తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
22 అక్టోబర్ 2025
పేజీలు : 08



Follow :



## పోలీస్ అమరులు ప్రజల గుండెల్లో ఉంటారు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో,అక్టోబర్ 21 (జనం సాక్షి) : శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు.

వార్త మెయిన్ 7లో

## తెలంగాణ రైజింగ్ సిటిజన్ సర్వేలో
# అందరూ పాల్గొనాలి..

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 21 (జనంసాక్షి):** తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047" సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 వ తేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున **www.telangana.gov.in /telanganarising** అనే వెబ్సైట్ ను సందర్శించి జిల్లా ప్రజలు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ కోరారు.



## సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, అక్టోబర్ 21(జనంసాక్షి) : వరితో పాటు వేరుశనగా, ఇతర ప్రత్యన్మయ పంటలను సాగు చేసి ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఆహార భద్రత పోషణ పథకం లో బాగంగా వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.



వార్త మెయిన్ 7లో

## తాడిచర్ల హెచ్‌పి పెట్రోల్ బంకు తనిఖీ



- డిసిఎస్ఓ, లీగల్ మెట్రాలజీ, సేల్స్ అధికారులు
- జనంసాక్షి వార్తకు స్పందన

మల్హర్,అక్టోబర్ 21(జనంసాక్షి) : భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని హెచ్ పి పెట్రోల్ బంకు పై అక్టోబర్ 19న ఆదివారం రోజున తాడిచర్ల హెచ్ పి పెట్రోల్ బంకు లో ఘరానా మోసం అనే కథనానికి స్పందించిన డిసిఎస్ఓ ఆదేశాల మేరకు, లీగల్ మెట్రాలజీ, హెచ్ పి పెట్రోలియం సెల్స్ అధికారులు మంగళవారం రోజున పెట్రోల్ బంకు ను తనిఖీ చేశారు.


తాడిచర్ల హెచ్‌పీ పెట్రోలు బంకులో
ఘరానా మోసం
- వినియోగదారులకు కుచ్చు టోపి
- విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

వార్త మెయిన్ 7లో

### మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన
## దుండగులను కఠినంగా శిక్షించాలి



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 21( జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని ఉరుసు దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేయబడిన మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం అత్యంత విచారకరమైన మరియు తీవ్రంగా ఖండనీయమైన చర్య అని బిసి ఇంటలెక్చువల్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ మండల పరిశరాములు అన్నారు. ఇలా ధ్వంసం చేయడం ఇది రెండోసారి అని గుర్తు చేశారు.మహాత్మా జ్యోతిరావు ఫూలే భారత సమాజంలో సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు, మహా సంస్కర్త. ఆయన విగ్రహాన్ని ధ్వంసం చేయడం ఆయన ఆత్మను అవమానపరచడమే కాకుండా సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల మనోభావాలను దెబ్బతీసే అమానుష చర్య అని పేర్కొన్నారుఈ ఘటనలో పాల్పడిన నిందితులను తక్షణమే గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బలంగా కోరుతున్నాము. అదేవిధంగా, అదే ప్రదేశంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహాన్ని మళ్లీ ప్రతిష్టించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కూడా మనవి చేస్తున్నాము.ఈ సంఘటనపై బి.సి. ఇంటెలెక్చ్యువల్స్ ఫోరం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పరశురాములు తెలిపారు.

## సహకార గ్రామీణ పరపతి సొసైటీ ప్రధాన కార్యాలయంలో లక్ష్మీదేవి పూజ



**భీమదేవరపల్లి అక్టోబర్ 21 (జనంసాక్షి) :** దీపావళి పర్వదినం సందర్భంగా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి , మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో లక్ష్మీదేవి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.సొసైటి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,జనరల్ మేనేజర్ యం.రాం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటి కొత్తకొండ బ్రాంచ్ ఆఫీసులో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు గజ్జి వీరయ్య,కార్యవర్గ సభ్యులు గనబోయిన శ్రీనివాస్,కాసిరెడ్డి వసంత,బొల్లంపెల్లి కుమారస్వామి, అంబాల రాములు,బేల కనుకమ్మ,కర్రె మహేందర్,కంది రవీందర్ రెడ్డి, మండ శ్రీనివాస్,చెవ్వల్ల బుచ్చయ్య,ఈర్ల మూగయ్య,గుగ్లోతు బాషు,గుర్రాల భాస్కర్ రెడ్డి,బొల్లపెల్లి వీరా రెడ్డి, కొయ్యడ జనార్ధన్, మంగ రామచంద్ర్, సంఘ సభ్యులు,సొసైటి ఉద్యోగులు,గ్రామస్తులు కూడా పాల్గొని దీపావళి వేడుకను ఆనందంగా జరుపుకున్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



**నెరడిగొండ అక్టోబర్21(జనంసాక్షి):**పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ అన్నారు. మంగళవారం రోజున మండలంలోని బొరిగాం గ్రామం తోపాటు పలు గ్రామాల్లో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ పశు పోషకులు పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని,ఈ వ్యాధి పాల ఉత్పతిని తగ్గించి బలహీనపరస్తుంది,ఈ గాలికుంటు వ్యాధిని నివారించడానికి టీకాలు అత్యవసరం,తమ పశువులకు తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు.

## మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండి

**నిర్మల్ రూరల్,అక్టోబర్21(జనంసాక్షి):** ఈనెల 24 ఉదయం 11గంటలకు మెదక్ జిల్లా చేగుంట మండలంలోని కర్ణాలపల్లి గ్రామం రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అమరవే ణి నర్సాగౌడ్,ప్రధాన కార్యదర్శి సిద్ధి రాములు గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్యంగా ప్రస్తుత అబ్కారి విధానం పై చర్చించడం జరుగుతుందని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు,గీత కార్మికుల పై ఎక్సైజ్ దాడులు,జనగామ జిల్లాకు పాపన్న జనగామ జిల్లాగా మార్చాలి,పెండింగ్ గీత కార్మికుల ప్రమాదా బీమా చెల్లింపులు, నిర్మాణం,భవిష్యత్ కార్యాచరణ పై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణలోనీ మోకుదెబ్బ జాతీయ ,రాష్ట్ర నాయకులు,అన్ని జిల్లాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, కార్యనిర్వాహక అధ్యక్షులు,మోకుదెబ్బ అనుబంధ యువజన,మహిళా సంఘాలు, తెలంగాణ గౌడ యువజన సంఘం నాయకులు, అందరూ హాజరై సమావేశాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.



# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

- ప్రజా ప్రతినిదులు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరి కాదు
- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న



**తొర్రూరు , అక్టోబర్ 21 (జనంసాక్షి):** 6 నెలలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గోపాలగిరి రోడ్డులో నిర్మించిన ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని చేస్తున్న పోరాటం ప్రజా ప్రతినిధులకు అధికారులకు కనిపించడం లేదా అని... పది రోజులుగా ఇల్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్లలో ఉంటున్నా కూడా స్థానిక ఎమ్మెల్యే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం ఎంతవరకు సమంజసం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న విమర్శించారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ల వద్ద సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుండా రెండు సంవత్సరాలు కాలయాపన చేసిందని ఆ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇండ్లను పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. ఆ ప్రభుత్వం చేసిన పని ప్రస్తుత ప్రభుత్వం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయి నాలుగు సంవత్సరాలు అవుతుందని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని గత ప్రభుత్వమే నిరంకుశ ప్రభుత్వమని గద్దె దించితే ప్రస్తుత ప్రభుత్వం కూడా వాళ్లకన్నా మేమేం తీసిపోలేదని దొందు దొందే అన్న రీతిలో ప్రస్తుత ప్రభుత్వ తీరు ఉందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి ఇల్లు లేని నిరుపేదలు గృహప్రవేశాలు చేసుకొని ఇండ్లలో ఉంటున్న వారికి వెంటనే పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లేనియెడల శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని అన్ని ప్రజా సంఘాలను కుల సంఘాలను ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు మర్క సాంబయ్య డొనుక దర్గయ్య, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, నాయకులు తిమ్మిడి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ శోభ, వరలక్ష్మి, శమీన, అమీన, అరుణ, భవాని, శ్రీలత, ధర్మన్న, అఖిల్, రేణుక, నాగమణి, మంజుల, రాధ, వసంత, కరుణ ప్రజా గాయకుడు గిద్దె రామ నరసయ్య, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు వినీత, మల్లయ్య, సాయిలు, సతీష్, రెడ్డబోయిన నరేష్, పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ. జానకి షర్మిల



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్21,(జనంసాక్షి):** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ.జి.జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు.పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ అన్నారు. అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థ ంగా తిప్పి గొట్టిన రోజు ఇది. ఈ సమరంలో కొంత మంది పోలీసులు అమరు లయ్యారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం.పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది, ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు, ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే, పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేము, ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే, ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే, అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు, దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు అని అన్నారు.ఈ సందర్భంగా.అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ అమరవీరు లకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్.ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్

**బెల్లంపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి):** పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. మంగళవారం బెల్లంపల్లి నియోజకవర్గం భీమిని మండలం అక్కలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు సంబంధించిన పేద రైతులు గత 50 సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని, భూమిని ఆధారంగా చేసుకుని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. పోడు భూముల విషయంలో పట్టాలిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇంతవరకు ఇవ్వకపోవడం రైతుల పట్ల నిర్లక్ష్యం చేయడమేనని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. పట్టా పాస్ పుస్తకాలు లేకపోవడం వల్ల రైతు భరోసా పంట రుణాలు పొందలేక పోతున్నారని, సాగు పెట్టుబడికి బయట అప్పులు తెచ్చుకొని సాగు చేస్తే అకాల వర్షాల వలన పంట నష్టం జరిగి, పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగు రైతులకు పట్టాలు ఇవ్వాలని లేని ఎడల రైతులతో కలసి పట్టాలు వచ్చేవరకు రైతులను కూడగట్టి పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దుర్గం రాజేష్, చప్పిడి అన్నారావు, దుర్గం ఇస్తారి, జుమ్మిడి శ్యామ్ రావు, దుర్గం బిక్కయ్య, చప్పిడి భీమయ్య, బుర్రి సంతోష్, చప్పిడి చిన్నయ్య, జాడి పోచయ్య, చప్పిడి పెంటయ్య, జుమ్మిడి సువాస్, చప్పిడి బుద్ధుల్, నజీర్, దుర్గం ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం సాయి భోజన్

**బెల్లంపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి):** విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్క చేయని అమరవీరులు, శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతటి సాహసానికైనా సిద్ధపడే యోధులు, సేవకు నిజమైన ప్రతీకలు, ప్రాణాలు కాపాడే సంరక్షకులు, మీ త్యాగాలు ఈ నేల ఎప్పటికీ మరువదు అని స్మరించుకుంటూ ప్రజా రక్షణలో ప్రాణాలు విడిచిన పోలీసు అమరవీరులకు ఘన నివాళులు తెలుపుతూ బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థంగా దాతలు, ట్రస్ట్ సభ్యుల సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తుల మధ్యాహ్నం ఆకలి తీర్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**అనుక్షణం వారి రక్షణలోనే...**

నేడు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ధైర్యంగా ఎవరి పనులు వారు చేసుకోగలుగుతున్నారంటే అనుక్షణం పోలీసులు మనల్ని రక్షించడానికి ఉన్నారనే ధీమానే కారణమని డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. వారు లేని సమాజాన్ని ఊహించుకోలేమని తెలిపారు. అలా ప్రజలకు సేవలు అందిస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల కుటుంబాలకు మనమంతా రుణపడి ఉంటామని తెలిపారు. పోలీసు అమరవీరుల కుటుంబాలు ఎక్కడున్నా యోగక్షేమాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



**అన్నదానానికి చేయూతనిద్దాం**

ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, బందెల కిరణ్, సునర్కర్ దేవాజి, దాగం శ్రీనివాస్, దాతలు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## దీపావళి పండుగ వేడుకల్లో పాల్గొన్న

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**ఆత్మకూరు, అక్టోబర్ 21 (జనంసాక్షి):** దీపావళి పండుగ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి బాణాసంచా కాల్చారు. అనంతరం దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ –"దీపావళి వెలుగుల పండుగ ప్రతి ఇంటిలో ఆనందం,ఐక్యత నింపాలని కోరు కుంటున్నాను అన్నారు.దీపావళి సందర్భంగా అందరికీ కొత్త ఉత్సాహం, అభివృద్ధికి మార్గం చూపాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.

## అమరుల త్యాగాలు చిరస్మరణీయం

### సిఐ అజయ్ కుమార్



**ఖానాపూర్ అక్టోబర్ 21 (జనంసాక్షి):** పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవని సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం సర్కిల్ ఆవరణలో పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల స్తూపం వద్ద పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారి జ్ఞాపకాలను స్మరించు కుంటూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

### బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్

**బెల్లంపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి):** శాంతి భద్రతల పరిరక్షణకై తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ కొనియాడారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ఘనంగా నిర్వహించారు. ఏసిపి రవి కుమార్ పోలీస్ అధికారులతో కలసి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ నిర్వహించి మరణించిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, వారి త్యాగ నిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని తెలిపారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా సైనికులు హతమార్చారని, వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని వివరించారు.



విధి నిర్వహణలో ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్, తాండూరు సిఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్సైలు, మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దండారి ఉత్సవాల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ అక్టోబర్ 21 (జనంసాక్షి) :** ప్రభుత్వం దండారి చెక్కు ఇవ్వడంలో ఆలస్యం చేసినా నేను రూ.10 వేలు అంది స్తున్నాను, దండారిల కొరకు ప్రత్యేక పథకం పెట్టి 10 వేలు అందించింది కేసీఆర్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం రోజున మండలంలోని బందంరేగడి గ్రామంలో దండారి ఉత్సవాలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలోని గుస్సాడీలు, మహి ళలు మంగళ హారతులతో, సాంప్రదాయపు నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దండారి నృత్యాలు వీక్షించిన అనంతరం మాట్లాడా రు. ఆదివా సులు ఎంతో గొప్పగా జరుపుకునే దండారి పండుగకు సహాయం అందించాలని గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి దండారి చెక్కులు ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గులాబ్ నానక్ సింగ్ అనిల్ యాదవ్ రమేష్ నజీర్ రాజు పాల్గొన్నారు.

## 24న జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలి



**చిట్యాల, అక్టోబర్ 21 (జనంసాక్షి):** 42 శాతం రిజర్వేషన్ ను 9 వ షెడ్యూల్లో చేర్చాలని, ఈనెల 24న హైదరా బాద్ ఇందిరా పార్కు వద్ద తల పెట్టిన మహాధర్నా ను విజయవం తం చేయాలని బిసి, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ కోఆర్డినేటర్ పర్లపల్లి కుమా ర్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్య ఉద్యోగ స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ ను తక్షణమే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వలన బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే రద్దుచేసి, బీసీ, ఎస్సీ, ఎస్టీలలో నిరుపేద వర్గాలకు ఇందులో ఆకాశం కల్పించి, రెండు లక్షల ఉద్యోగాల భర్తీని వెంటనే ప్రారంభించాలి. ప్రవేశ పరీక్షలకు సంబంధించిన జీవో 29 ని రద్దు జేసి పాత జీవో 55 ను పునరుద్ధరించాలని అన్నారు. నామినేటెడ్ కార్పొరేషన్ పదవులలో సామాజిక న్యాయం పాటించి బీసీ, ఎస్సీ ,ఎస్టీలకు జనాభా దమాషా ప్రకారం నియమించడానికి ఈనెల 24న జరిగే మహా ధర్నా కార్యక్రమంలో మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహనా

**పెంచికల్ పేట్ అక్టోబర్ 21,(జనంసాక్షి):** రోజురోజుకు పెరుగుతున్న, నేరాల పట్ల, జాగ్రత్తగా ఉండాలని, ఎస్. ఐ. అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని కేజీబీవీ పాఠశాలలో, మంగళవారం రోజున, పోలీసు అమరవీరుల జయంతిని పురస్కరించుకొని, విద్యార్థుల చే, వ్యాసరచన, పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళా భద్రతల పట్ల అప్రమతం, అపదా సమయంలో 100.కు డయల్ ఏవిదంగా చేయాలి, విద్యార్థుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే, తమ దృష్టికి తీసుకో రావాలని వివరంగా విద్యార్థుల కు చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో, కేజీబీవీ ఎస్. ఓ, కవిత, ఉపాధ్యాయుల బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్ర అడ్వకేట్ ఫోరం ఉపాధ్యక్షుడికి సన్మానం




**ఖానాపూర్ అక్టోబర్ 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ ఫోరం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మంత్రజ్యం సురేష్‌ను బార్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. మంగళవారం ఆయన నివాస గృహంలో సన్మానించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఆయన భవి ష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షబ్బీర్ పాషా, రాస మల్ల అశోక్, షేక్ ఖదీర్‌లు ఉన్నారు.

## పార్టీని కాపాడిన వారికే అధిష్టానం అవకాశం ఇవ్వాలి



**బెల్లంపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ని కాపాడిన వారికే అధిష్టానం అవకాశం ఇవ్వాలని బెల్లంపల్లి కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ గౌస్ బాయ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచి ర్యాల జిల్లాలో డిసిసి అధ్యక్షురాలు సురేఖ ప్రేమ్ సాగర్ రావు పార్టీ కష్టకాలంలో పార్టీని కాపాడారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు బిఆర్ఎస్ అరాచక పాలనలో కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, రైతులకు, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ధైర్యం చెప్పిన నాయకుడు ప్రేమ్ సాగర్ రావు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు ఇంద్రవెల్లి సభను విజయవంతం చేయడం ప్రేమ్ సాగర్ రావుకే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సభ్యత్వాన్ని ముందంజలో ఉంచిన నాయకుడు, ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను అని చెప్పి మనోధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కల్పించే నాయకురాలు సురేఖమ్మ అన్నారు. మహిళల పట్ల సొంత తల్లిలా చూసుకునే మాతృమూర్తి అన్నారు. అధిష్టానం డిసిసి పదవి కోసం అబ్జర్వర్లను పంపించడం గొప్ప విషయం అని అన్నారు. చాలామంది దరఖాస్తులు చేసుకున్నారని, అధిష్టానం దరఖాస్తులను పరిశీలించి ఎవరైతే ఈ ఆదిలాబాద్ జిల్లాను కాపాడినారో తెలుసుకొని, ప్రజల అభిప్రాయాలను స్వీకరించి డీసీసీ అధ్యక్షుల ఎంపిక చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ మ్మద్ షకీల్ భాయ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ తుంగల మల్లేష్, ఆడెపు మహేష్, మహమ్మద్ అస్లం, గుంపుల శంకర్ యూత్ నాయకుడు అచ్చ శివ, మాజీ ఎంపీటీసీ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి సంబరాలు



**బెల్లంపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో సోమవారం దీపావళి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. సూర్యోదయానికి ముందే కోలలు తిప్పారు. కోలారే కోలా అంటూ ఒక పెద్ద కర్రకు చిన్న చిన్న కట్టెపుల్లల మోపు కట్టి దానికి నిప్పంటించి కోలలు తిప్పడం ఆనవాయితీ. ఇలా చేయడం వల్ల గాలి, ధూళి దరి చేరవని నమ్మకం. అనంతరం లక్ష్మి పూజ, కేదారేశ్వర వ్రతం చేసి మొక్కులు తీర్చుకున్నారు. వ్యాపారులు తమ వ్యాపారం బాగా జరగాలని, వ్యాపారంలో మరింత వృద్ధి కలగాలని, దుకాణాలను అందంగా తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు చేశారు. తమకు లక్ష్మి దేవి కటాక్షం కలగాలని పూజలు చేశారు. సాయంత్రం కాగానే దీపాల అలంకరణ, టపాసుల మోత, మతాబులు, చిచ్చుబుడ్లు, కాకర వత్తులతో ప్రకాశవంతం చేశారు. కాగా దీపావళి సందర్భంగా టపాసుల ధరలు తారాజువ్వలాగా పైకి ఎగిరి పోవడంతో సామా న్యుడు మాత్రం టపాసుల జోలికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. టపాసుల ధరలకు వ్యాపారులు చెప్పిందే వేదంగా మారింది. టపాసుల ధరల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టక పోవడంతో సామాన్యునికి టపాసులు అందని ద్రాక్ష లాగా మారింది. ఇకముందైన టపాసుల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకో వాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా దీపావళి సంబరాల వేడుకలు



**చిట్యాల,అక్టోబర్ 21 (జనంసాక్షి):** మండలంలోని గ్రామాలలో మంగళవారం అంగరంగ వైభవంగా దీపావళి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో దీపాలతో వెలుగులు విరజిమ్మాయి. భక్తిశ్రద్ధలతో లక్ష్మీ పూజలు నిర్వహిచి, పిం డి వంటల విందులతో సందడి చేశారు. సాయంత్రం టపాసుల సందడి మొదలై ంది. చిన్నపిల్లల దగ్గర నుంచి ముసలి వరకు, టపాసులు పేల్చి సంతోషించారు. సాయంత్రం దీపాలకాంతుల్లో ప్రతిగృహం దేదీప్యమానంగా అలంకరించబడ్డాయి.

## ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జాయింట్ సెక్రటరీగా ఉడుత గణేష్



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 21 (జనంసాక్షి) :** ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ హన్మకొండ జిల్లా జాయింట్ సెక్రటరీగా మండలంలోని తానేదార్ పల్లి గ్రామానికి చెందిన ఉడుత గణేష్ ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మెరుగు రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ కేంద్రంలో ఉడుత గణేష్ మాట్లాడుతూ మానవహక్కులకై పోరాడి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడానికి కృషి చేస్తానన్నారు.ప్రతి పౌరుడు తమహక్కులు తెలు సుకొని స్వేచ్ఛగా బ్రతడానికి నా వంతుగా అవగాహన కల్పిస్తానని పేర్కొన్నారు.తన ఎంపి కకు సహకరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బక్కి వంశీకి ధన్య వాదాలు తెలిపారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్

**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 21(జనంసాక్షి):** ప్రజల ధన, మాన ప్రాణ రక్షణలో అహర్నిశలు కృషి చేస్తూ విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివనీ జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ అన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం లో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 21 అక్టోబర్ 1959 వ సంవత్సరం లో సి.ఆర్.పి.యఫ్ - ఎస్.ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన ఆర్మీ పై దొంగ దాడి చేసి 10 మందిని జవాన్ లను హతమార్చిందని, ఆ రోజు నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నం అన్నారు. ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవి మన రాష్ట్రంలో గతంలో నక్సలిజం ప్రభావం ఎక్కువగా ఉండేదని, ఆ సమయంలో ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగిందని, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛతీస్ ఘడ్ మరియు అస్సాం వంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలోనూ అనేక మంది జవాన్లను కోల్పోవడం జరిగిందన్నారు. జమ్ముకాశ్మీర్ లాంటి రాష్ట్రాలలో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదులతో ఎంతో మంది పోలీసులు, ఆర్మీ జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉగ్ర మూకలను హతమార్చి, తమ తనువులను చాలించారని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే మనం ఈ రోజు స్వేచ్ఛ గా ఉండ గలుగుతున్నాం అన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధిని ర్వహణలో 191-మంది జవాన్లు వీర మరణం పొందారని, ఇందు లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 5- మంది ఉన్నారు. పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుం దన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణకిషోర్, గంద్రతి మోహన్, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయప్రతాప్, సీఐలు, ఆర్.ఐలు ఎస్.ఐ అధికారులు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.



# కోతుల బెడద నుండి ప్రజలను, పంట పొలాలను కాపాడండి

### సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్

**ఏటూరునాగారం,అక్టోబర్ 21(జనంసాక్షి):** జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం రేంజర్ అబ్దుల్ రెహమాన్ కు మెమోరాండం సమర్పించారు. ధర్నాకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి, ఎండి దావూద్ లు హాజరై ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ, మండలంలో అనేక గ్రామాల్లో కోతుల సమస్యతో గడిచిన పది సంవత్సరాల నుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు, గ్రామపంచాయతీ లు, ఫారెస్ట్ అధికారులు ఎలాంటి చొరవ చూపలేదని సత్వరమే ఈ సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం చీకటి పడే వరకు రైతులు ఆదమరచి ఉంటే పంట పూర్తిగా ధ్వంసం అయినట్లే అదేవిధంగా ఇళ్లల్లో, చిరు వ్యాపారులు తలుపులు తీసి ఉంటే చాలు అంతే సంగతులు ఏదో ఒకటి మాయం అయినట్లే, దొంగలైతే రాత్రి పడతారని ఉంది కానీ కోతులు మాత్రం పట్ట పగలే దొంగలు పడ్డట్టు చేస్తున్నాయన్నారు. రోడ్డు వెంట నడవాలి అంటే ప్రాణం అరచేతిలో పెట్టుకొని నడవాల్సిందే అని ఏ చెట్టు మీద నుండో, ఏ గొంది లో నుండో మందకు మంద పరిగెత్తుకొని వచ్చి బెదిరించి చేతిలో ఏది ఉంటే అది లాక్కెళ్ళడమో మీద పడి గాయపరచడం చేస్తున్నాయని వారన్నారు. అంతేగాక ఒకప్పుడు పల్లె ప్రజలు పెరట్లో లేదంటే పొలం వద్దనో కూరగాయలు పండించుకొని తినటం తరతరాలుగా వస్తుంది. కూరగాయలు కొనకుండా డబ్బుకు డబ్బు ఆదా, మరోపక్క పురుగు, బలం మందులు వాడకం లేని కూరగాయల వలన ఆరోగ్యం కూడా దెబ్బతిన్నది. సహజంగా కాసే దానిమ్మ, నేరేడు, సీతాఫలం, జామ, మామిడి పండ్లతోపాటు పోషకాలతో కూడిన బీర, చిక్కుడు, సొర కోతుల బెడద వలన కరువైనాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు టి రవి, జే దామోదర్, మండల కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, టి కృష్ణయ్య, జె రవితేజ, శ్రీను, కర్నే లాజర్, నాయిని కృష్ణ, సారబాబు, తాటి జోగయ్య, భద్రయ్య, కుమ్మరి నరసింహారావు, నందు, సంతోష్, శాంతకుమారి, మధులతోపాటు 60 మంది పాల్గొన్నారు.




## ఘనంగా దీపావళి పర్వదిన వేడుకలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 21 (జనంసాక్షి):** దీపావళి పర్వదిన వేడుకలను మండల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని 30 గ్రామాల లోని ప్రజలు వేకువ జామునే లేచి తలంటు స్నానాలను ఆచరించి ఇళ్లలో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే నోము లు ఉన్నవారు శ్రీ కేదారేశ్వర వ్రతం నిర్వహించి నోములను నోచుకు న్నారు. సాయంత్రం వేళలో తమ ఇళ్ళ ముందు దీపాలను వెలిగించి టపాకాయలను కాల్చి సంబరాలను చేపట్టారు.దీంతో గ్రామాలలో ఎటు చూసినా దీపావళి పండుగ సందడి వాతావరణం కనిపించింది.

## మందిర ప్రతిష్టకు ఆహ్వానం




**ఖానాపూర్ అక్టోబర్ 21 (జనంసాక్షి):** శ్రీ గోదా శ్రీకృష్ణ మందిర ప్రతిష్ట మహా కుంభ సంప్రోక్షణ శుభ ఆహ్వాన పత్రికను గోదా గోష్టి నిర్వాహకులు తహసిల్దార్ సుజాత రెడ్డి, సిఐ అజయ్ కుమార్‌లకు అందజేశారు. మంగళవారం తాహసిల్దార్, సిఐ కార్యాలయాలకు వెళ్లి వారికి ఆహ్వాన పత్రిక అందజేసిన సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు. ఈనెల 23వ తేదీ నుండి మహా కుంభ సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణాచార్యులు, కొత్తపల్లి సురేష్ కుమార్, అల్లాడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట.అశోక్

**నిర్మల్ బ్యూరో, అక్టోబర్21 (జనంసాక్షి) :** ప్రతినెలా జీతంలో నుంచి..భవిష్యత్తు అవసరాల కోసం దాచుకున్న.... ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బుని... గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం.నుండి బిల్లు క్లియర్ కాకుండా. ఈ కుబేర్ వద్ద పెండింగ్ ఉంటున్నాయని.గతంలో ప్రభుత్వం ప్రతినెలా 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తాను హామీ ఇచ్చి.పాక్షికంగానే నెరవేర్చిందని... ఆసుపత్రి ఖర్చులకు పిల్లల పెళ్లి లకు దాచుకున్న సొమ్ము రాక ఉపాధ్యాయులు మనో.వేదన గురి అవుతున్నారని. కావున ప్రభుత్వం వెంటనే... పెండింగ్ బిల్లు క్లియర్ చేయాలని ఇప్పటికే బకాయి ఉన్న ఐదు డిఏలను క్లియర్ చేయాలని పిఆర్సి వెంటనే ప్రకటించాలని. మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో.జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట అశోక్ డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో. ఆర్థిక కార్యదర్శి కురుమే నాగయ్య.. కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ గోవర్ధన్ . జిల్లా కార్యదర్శి గట్టు శ్రీనివాస్.. పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



## -బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 21(జనంసాక్షి):** పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కుమార్, పోలీస్ అధికారులు అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ర నిర్వహించగా, అధికారులు రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరంమాట్లాడుతూ,పోలీసు అమరవీరుల త్యాగఫలంతోనే నేడు ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారని,వారి త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. 1959లో అక్సాయ్ చిన్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలోమరణించిన 10 మంది సీఆర్పీఎఫ్ పోలీసులను స్మరించుకునే రోజే ఈ అమరవీరుల దినమని తెలిపారు. అలాగే విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, పోలీస్ సిబ్బంది ధైర్యంగా ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. అమరుల త్యాగాలను గుర్తుంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్, టౌన్ సీఐ శ్రీనివాస్, తాండూరు సీఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



## భూపాలపల్లి మున్సిపాలిటీకి 50 కోట్ల నిధులు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూభూపాలపల్లి మునిసిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 50 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. భూపాలపల్లిని ఒక ఆధునిక మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగిందని, ఈ నిధులతో పట్టణంలో రోడ్లు, కాలువలు, తాగునీటి సౌకర్యాలు, పట్టణ సౌందర్యం, జయశంకర్ జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్, హనుమాన్ జంక్షన్ వెడల్పు, పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అమృత్సర్ స్కీం కింద 23 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భూపాలపల్లి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ భవనానికి ఐదు కోట్ల రూపాయలు, గిరిజన భవనానికి కోటి రూపాయలు వెచ్చించామని తెలిపారు. పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.సి.సి సభ్యులు చల్లూరి మధు, మాజీ మార్కెట్ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, ముంజాల రవీందర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏరియా బదిలీ వర్కర్స్ సెక్రటరీ గా సురేష్ యాదవ్ నియామకం



శ్రీరాంపూర్ (జనంసాక్షి): ఆర్కే7 గని ఉద్యోగి తోకల సురేష్ యాదవ్ ని ఐఎన్టీయుసి యూనియన్ ఏరియా సెక్రటరీ(బదిలీ వర్కర్స్,జనరల్ అసిస్టెంట్స్ ఇంచార్జ్)గా నియమిస్తూ మినిమం వెజ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్,ఐఎన్టీయుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సురేష్ యాదవ్ కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ బదలి వర్కర్స్,జనరల్ అసిస్టెంట్స్ లకీ ఏ సమస్యలు వచ్చిన వారి సమస్యలు పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తానని, ఐఎన్టీయుసి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఈ నెల 25వ తేదీలోగా సిటిజన్ సర్వేలో పాల్గొనాలి

# జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,అక్టోబర్ 21, (జనంసాక్షి)**తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా లిమీ స్వరం – మీ దార్శనికత – మా భవిష్యత్తులి నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన సిటిజన్ సర్వే కార్యక్రమంలో ఈ నెల 25వ తేదీలోగా పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్య సంబరాలు జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ – తెలంగాణ రైసింగ్ విజన్ – 2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ. లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ లోగా విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ విజన్ – 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని, ఇందు కొరకు %www.telangana. gov.in/telanganarising% వెబ్ సైట్ లో సందర్శించాలని తెలిపారు.

# తొర్రూరు పట్టణంలో గ్రానైట్ లారీ భీభత్సం

## పట్టణ కేంద్రంలో వరుస ప్రమాదాలు

## పరిమితికి మించి గ్రానైట్ బండరాయి తరలింపు



**తొర్రూరు , అక్టోబర్ 21 (జనం సాక్షి) :** గ్రానైట్ లారీలు జాతీయ రహదారుల పై భీభత్సం సృష్టిస్తు న్నాయి. తొర్రూరు పట్టణ కేంద్రం లో వరుస రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. ఈ నేపథ్యంలో గ్రానైట్ లారీ పరిమితికి మించి గ్రానైట్ బండరాయి ని తరలిస్తున్న క్రమంలో పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున డివైడర్ ను డికొట్టడంతో గ్రానైట్ రాళ్లు లారీ క్యాబిన్ పై పడి వెంటనే రోడ్డుపై పడడం జరిగింది ఈ ఘటనతో తొర్రూరు ప్రధాన రహదారిపై ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడడం జరిగింది. ఈ ప్రమాదం లో గ్రానైట్ లారీ నుజ్జు నుజ్జు కావడంతో లారీ డ్రైవర్ క్లీనర్ కి తీవ్ర గాయాలు కావడం జరిగింది హుటాహుటిన బాధితులను ఖమ్మం ఆసుపత్రికి తరలించడం జరిగింది. తెలుసుకున్న పోలిసులు లారీని రోడ్డు పై నుంచి తోలగించి కోంత మేర ట్రాఫిక్ ను క్లియర్ చేశారు .ప్రజల ప్రాణాలను సైతం లెక్క చేయకుండా జాతీయ రహదారిపై పరిమితికి మించి గ్రానైట్ బండరాయి ని తరలిస్తున్న సంబందిత అధికారులు పట్టించుకోకపోవడం గమనర్హం..ఈ ప్రమాదానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమైనట్లు తెలుస్తుంది. పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారి కావడంతో వేయిల సంఖ్యలో అవసరాలకనుగుణంగా ప్రజలు నిత్యం వస్తుంటారు. పగటి వేళ ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటే ప్రాణ నష్టంతో పాటు ఆస్తినష్టం జరిగేదని పలువురు భావిస్తున్నారు. ఈ ప్రమాదం లో ఏలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిమితికి మించి అధిక లోడుతో వాహానాలకు అనుమతి ఇవ్వకుండా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**పాలకుర్తి, అక్టోబర్ 21(జనంసాక్షి)** మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఆలయం కళ్యాణ మండపం పనులు వారంరోజుల్లో పూర్తి చేయాలని. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని కళ్యాణ పండపాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ మండపం పనులు వారంలో పూర్తయితే నవంబర్ మొదటి వారంలో ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. కళ్యాణ మండపాన్ని పంక్షన్ హాలు గా మార్చడానికి కావలసిన కుర్చీలు, డేకరేషన్ కు సంబంధించిన సామాగ్రి, సివిల్ వర్క్స్ పాల్ సీలింగ్, రంగులతో పాటు ఎలాంటి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని అన్నారు. ఆనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సందర్శించి భూభారతి, సాదాబైనామాలను పరిశీలించారు. ప్రభుత్వం నిషేదించిన 22 ఏ జాబితాను సరిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్ రికార్డులు ఉండకూడదని సూచించారు. ఆయన వెంట డీపీవో స్వరూప, డీఆర్డీవో పీడి వసంత, ఏపీడీ నూరోద్దీన్ తహసీల్దార్ నాగేశ్వరచారి, ఎంపీడీవో రవీందర్, ఆర్ రాకేష్. తదితరులు ఉన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా దీపావళి వేడుకలు



పాలకుర్తి, అక్టోబర్ 21(జనంసాక్షి) మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దీపావళి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నోములు ఉన్నవారు ఉదయం నుంచి రాత్రి వరకు పురోహితుల మంత్రోచ్ఛరణల నడుమ అమ్మ వారికి ప్రత్యేక పూజలు. నిర్వహించారు. అమ్మవారికి ధూప దీప ఆరాధనతో పాటు పాటు పిండి వంటలు. నైవేద్యాలు సమర్పించారు. బంధుమిత్రులతో విందులతో సందడి చేశారు. సోమవారం రాత్రి టపాసుల సవ్వడి,బాణాసంచ శబ్దాల మధ్య దీపావళి పండుగను కన్నుల పండుగ నిర్వహించుకున్నారు.

## కళ్యాణం షాపింగ్ మాల్ లో స్మార్ట్ టీవీల లక్కీడ్రా



**పాలకుర్తి, అక్టోబర్ 21(జనంసాక్షి)** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో గల కళ్యాణం షాపింగ్ మాల్ లో దసరా, దీపావళి పర్వదినాలకు పురస్కరించుకొని 3000 వరకు వస్త్రాలను కొనుగోలు చేసిన కస్టమర్లకు స్మార్ట్ టీవీ కూపన్లు అందించడంతో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కళ్యాణం షాపింగ్ మాల్ యజమాని పగడాల శ్రీధర్ ఆధ్వర్యంలో షాపింగ్ మాల్ లో డ్రా నిర్వహించారు. డ్రాలో గూడూరు గ్రామానికి చెందిన ఎండి నజీర్, పాలకుర్తి గ్రామానికి చెందిన జీడి యశశ్విక, దేవరపల్లి మండలం మాదాపురం గ్రామానికి చెందిన సతీష్, జఫర్గఢ్ మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన జి రమ, స్టేషన్ ఘన్పూర్ మండలం ఇప్పగూడెం క చెందిన ఎం కరుణాకర్, పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన పట్టూరీ రాకేష్, ఈరవెన్ను గ్రామానికి చెందిన బిర్రు సోమన్న, ముత్తారం గ్రామానికి చెందిన ఎల్ మంజుల లు లక్కీ డ్రా లో స్మార్ట్ టీవీలను గెలుపొందారు. లక్కీ డ్రా లో గెలుపొందిన కస్టమర్లకు షాపింగ్ మాల్ యజమాన్యం టీవీలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ 780 మంది 3 వేలకు పైన వస్త్రాలను కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి డ్రా కూపన్లను అందజేశామని తెలిపారు. డ్రాలో స్మార్ట్ టీవీలు పొందిన కస్టమర్లకు టీవీలను బహుకరించామని తెలిపారు. వస్త్రాలు కొనుగోలు చేసిన కస్టమర్లు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## దీపావళి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించిన సీనియర్ జర్నలిస్ట్ కోల రాజేందర్ గౌడ్.



**ఆత్మకూరు, అక్టోబర్ 21 (జనం సాక్షి):**వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కోల రాజేందర్ గౌడ్ అంగరంగ వైభవంగా వేడుకలను జరుపుక న్నారు. నీరుకుళ్ళ లో జరిగిన ఈ కార్యక్రమంలో కోల రాజేందర్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆనందోత్సాహాల మధ్య బాణసంచా కాల్చి, ప్రజలతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నీరుకుళ్ళ ప్రజలకు దంపతులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపుతూ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు నిండాలని ఆశిస్తున్నట్లు కోల రాజేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ పండుగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ శాంతి, ఆనందంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చెయ్యాలి




**పెంచికల్ పేట్ అక్టోబర్ 21,జనంసాక్షి,** రాష్ట్ర ప్రభుత్వం, పేదలకు, సొంతింటి కల నెరవేరాలనే ఉద్యేశ్యంతో ఇందిరమ్మ పేరుతో ఇండ్లను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మండలంలోనీ ఎల్కపల్లి, పోతేపల్లి, చెడ్వాయి, లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని,ఎంపీడీఓ, ఆల్బర్ట్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇండ్లను త్వరగా పూర్తి చేయాలనీ, కట్టుకో లేని పరిస్థితి లో ఉంటే, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇవ్వటం జరుగుతు ందని తెలిపారు. ఈ కార్యక్రమం లో లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆలయానికి వెండి మిశ్రమ తీర్థపాత్ర వితరణ



**పాలకుర్తి, అక్టోబర్ 21(జనంసాక్షి)** మండలంలోని వల్మిడి శ్రీ సీతాం రామచంద్రస్వామి ఆలయానికి పాలకుర్తికి చెందిన భక్తుడు వీరమనేని బిక్షపతిరావు, పార్వతీ దంపతులు మంగళవారం వెండి మిశ్రమ తీర్థ పాత్ర (ఉద్దరిణి)ని ఆలయ సిబ్బందికి అందచేశారు. ఈ సందర్భంగా భక్తులు బిక్షపతిరావు మాట్లాడుతూ తన కూతురు మౌనిక పేరుతో రూ.27 వేలు విలువగల వెండి మిశ్రమ తీర్థపాత్రను ఆలయానికి అందచేసినట్లు తెలిపారు. ఆయన వెంట అర్చకుడు సుందరాచార్యులు. ఉద్యోగి కుమారస్వామి. ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు పగడ్బందీగా చేపట్టాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్,అక్టోబర్ 21 (జనం సాక్షి)**జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,నిర్వహణ తదితర అంశాలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వరి కోత ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సన్న,దొడ్డు రకాల ధాన్యం కోసం వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని,సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.కేంద్రాల్లో తూకపు యంత్రాలు,తేమ యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగా పరిశీలించాలని,ప్రతి వేయింగ్ మిషన్‌కి తప్పనిసరిగా స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలు గ్రామాల సమీపంలో ఏర్పాటు చేసి రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. టార్పలిన్‌లు,గన్ని సంచులు సరిపడా అందుబాటులో ఉంచాలని, లారీలు,కూలీల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు.అవసరమైతే కంట్రోల్ రూమ్ నంబర్ 9182958858ను సంప్రదించవచ్చని తెలిపారు.కొనుగోలు ఏజెన్సీల సిబ్బందికి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, హార్వెస్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు.రోజువారీగా వరి ధాన్యం కొనుగోలు వివరాలను తమకు అందజేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్,పౌర సరఫరాల అధికారి రాజేందర్,జిల్లా మేనేజర్ సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి పాలన పథకం కీలకం

### జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బాలరక్షక్ భవన్‌లో మంగళవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "పాలన పథకం"పై ఐసీడీఎస్ సిబ్బందికి ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలన పథకం లక్ష్యాలు, అమలు విధానం, డేటా సేకరణ పద్ధతులు, మొబైల్ అప్లికేషన్ వినియోగం తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర లీడ్ రాజారామ్ ప్రసాద్, ప్రోగ్రామ్ అధికారి మాణికప్ప ప్రధాన శిక్షణదారులుగా పాల్గొన్నారు. అనంతరం వారు రిక్షా కాలనీ, సంజయ్ నగర్, మహాలక్ష్మి వాడ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, కేంద్రాల పనితీరును పరిశీలించారు.అనంతరం అధికా రులు జిల్లా కలెక్టర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, పూల మొక్కను అందజేశారు. పాలన పథకం అమలు పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, పాలన పథకం అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని, పిల్లలు, గర్భిణీలకు శారీరక, మానసిక అభివృద్ధికి సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సమగ్రంగా పనిచేస్తే గ్రామస్థాయిలో సానుకూల మార్పులు కనిపిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, సీడీపీఓలు సౌందర్య, శారద, ఉమాదేవి, నర్సమ్మ, వినూత్న, డీఎంసీ యశోద, సూపర్వైజర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహానికి విరాళం

**ఆత్మకూరు, అక్టోబర్ 21 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలం కటాక్ష పూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి విరాళం కేశెట్టి ప్రభాకర్50116 మహ్మద్ సలీం పాష 10016/- పదివేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న విగ్రహానికి ఏర్పాటుకు కులమతాలకు అతీతంగా విరాళం అందించడం సంతోషదాయకమన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మచ్చిక రవి, గౌడ సంఘం నాయకులు బత్తిని సునీల్, మనోజ్ ,దేవేందర్, శ్రీనివాస్,నరేష్,మొగిలి,రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## గణపురం విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గణపురం, అక్టోబర్ 21 (జనం సాక్షి):** గణపురం విశ్వబ్రాహ్మణ సంఘం టౌన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిలుమోజు కిరణ్. ఉపాధ్యక్షులుగా బాలాజీ నవీన్ లు ఎన్నికయ్యారు. నూతన కమిటీని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలి : ఏవో వేణుగోపాల్

**మంగపేట అక్టోబర్ 21(జనంసాక్షి)**వానాకాలం 2025 సంవత్సరానికి సంబంధించిన పంట వివరాలను గ్రామపంచాయతీల పరిధిలోగల ఏఈఓ లు నమోదు చేసి ఆయా గ్రామాల వాట్సప్ గ్రూపులలో అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శులకు వివరాలను అందజేయడం జరిగిందని మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి రావుల వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నమోదు వివరాల్లో మార్పులు చేర్పులు గానీ ఏమైనా తప్పిదాలు ఉంటే వెంటనే సంబంధిత క్లస్టర్ లోని ఏఈఓ లకు తెలిపి పంటకు సంబంధిత వివరాలను నమోదు చేయించుకోవాలని అలాగే పట్టా లేని రెవెన్యూ భూములు, పోడు భూములలో పంటలను సాగు చేసే రైతులు వెంటనే మీ ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫోన్ నెంబర్, వేసిన పంట వివరాలు, పంట విస్తీర్ణాన్ని సంబంధిత ఏఈఓ లకు రైతు వేదిక కార్యాలయంలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాల్సిందిగా వారు తెలిపారు. పంట వివరాలను తప్పుగా నమోదు అయిన లేక అసలే నమోదు చేసుకోనట్లయితే పంట విక్రయించే సమయాల్లో సమస్యలు తలెత్తుతాయని తప్పకుండా తప్పిదాలను సరిచేసుకొని పంట వివరాలను నమోదు చేయించుకోవాలని వారు సూచించారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుదాం

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుదామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ జయశంకర్ జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో మాదకద్రవ్య రహిత జిల్లాగా మారేందుకు చర్యలు ముమ్మరం అవుతున్నాయని అన్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి ఆదేశాల మేరకు "మిషన్ పరివర్తన్" కార్యక్రమాన్ని మంగళవారం కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించడం జరిగిందని, మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోందని తెలిపారు. మన అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలపై వివరించారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే 100 లేదా, 14446 లేదా, 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



**సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి**

తెలంగాణ రైజింగ్ -2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున **www.telangana.gov.in /telanganarising** అనే వెబ్సైట్ ను సందర్శించి తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

## తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి



**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ బ్యూరో, అక్టోబర్21 (జనంసాక్షి) :** తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం తెలిపారు. తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని తెలిపారు. %ఌఌ్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅ ̄/వశ్రీఖఅస్త్రుఖఋతీఱం-ఱఅస్త్ర% అనే వెబ్ సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను పొందుపరచాలని అన్నారు. శక్తివంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు.

## కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**చెన్నారావుపేట, అక్టోబర్ 21 (జనం సాక్షి):** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో హెడ్ కుక్ ఒక పోస్టు, మోడల్ స్కూల్ అమీనాబాద్ లో అసిస్టెంట్ కుక్ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ మంగళవారం తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో హెడ్ కుక్ పోస్టుకు పదవ తరగతి పాస్ అయి ఉండాలన్నారు.అలాగే మోడల్ స్కూల్ అమీనాబాద్ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టులు (రెండు) ఏడవ తరగతి పాస్ అయి ఉండాలన్నారు. పై పోస్టులకు దరఖాస్తు చేసే వారు తప్పకుండా స్థానిక మండలం వారు అయి ఉండాలన్నారు.అలాగే 18 నుండి 45 సంవత్సరాల వయస్సు లోపు వారై ఉండాలని మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పోస్టులకు ఈనెల 25 వరకు చివరి తేదీ అని దరఖాస్తులతో పాటు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో తదితర సర్టిఫికెట్ లను అందజేయాలన్నారు. హెడ్ కుక్ పోస్టుకు దరఖాస్తులను కస్తూర్బా పాఠశాలలో, అలాగే అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులను మోడల్ స్కూల్ అమీనాబాద్ లో సమర్పించాలని ఆమె కోరారు.

## నిరాశ్రయులు, అనాథల నడుమ దీపావళి వేడుకలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీపావళి పండుగను ప్రత్యేకంగా నిరాశ్రయులు, అనాథల మధ్యలో స్కై ఫౌండేషన్ నిర్వహించింది. ఆధారంలేకుండా హైదరాబాద్ మహానగరం రోడ్ల పక్కన, ఫుట్పాత్లపై జీవనం సాగిస్తున్న వారితో స్వయంగా దీపావళి దీపాలు వెలిగించే అవకాశం కల్పించి, ఆనందం నింపినట్లు ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా దీపావళి పండుగ ప్రత్యేక వంటకం పేణిల పాయసం, అరటి పండ్లు అందజేశారు. ఈ వేడుకల్లో భాగస్వాములైన నిరాశ్రయుల ముఖాల్లో కనిపించిన సంతోషం కోటి దీపాల వెలుగులా మారి, పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చింది. దీపావళి వేడుకలను నిర్వహించినందుకు స్కై ఫౌండేషన్కు నిరాశ్రయులు, అనాథలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని పాల్గొని సేవా కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు.





## వంట మనిషి ఉద్యోగానికి దరఖాస్తులు స్వీకరణ

**ఖానాపురం, అక్టోబర్ 21 (జనంసాక్షి):** ఖానాపురం మండలంలోని 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఏడవ తరగతి పాస్ అయిన మహిళలకు వంట మనిషి ఉద్యోగానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు కానాపురం ఎంఈఓ శ్రీదేవి తెలిపారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామంలోని మోడల్ స్కూల్ హాస్టల్ నందు సహాయక వంటమనిషిగా పనిచేయుటకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ దరఖాస్తులను మోడల్ స్కూల్ కార్యాలయంలో ఆసక్తి కలిగిన మహిళా వంట మనుషులు కోసం ఈ నెల 25 వరకు దరఖాస్తులను అందించాలని కోరారు . దరఖాస్తు దారులు స్టడీ సర్టిఫికెట్ లు , క్యాస్ట్, రెసిడెన్స్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు జీరాక్స్ 2 సెట్లు మోడల్ స్కూల్ కార్యాలయంలో అందజేయాలి. అనంతరం నిర్ణయించిన తేదీలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సమాచారం అందించి ఎంపీడీఓ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ ద్వారా ప్రత్యేక ఇంటర్వ్యూ,డెమో నిర్వహించి ఎంపిక చేస్తారు.

## డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించాలని స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం

**గోదావరిఖని సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయ కమీషనర్ హరి ప్రచౌరీ**



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 21, (జనంసాక్షి) :** ప్రతి నెల బొగ్గు గని మాజీ విశ్రాంత పెన్షన్ తీసుకునే సింగరేణి పెన్షనర్లు ప్రతి ఏడాది సమర్పించే డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ ను నవంబర్ నెలలో సమర్పించాలని గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్ ) ప్రాంతీయ కార్యాలయ కమీషనర్ హరి ప్రచౌరీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంశంపై జార్ఖండ్ రాష్ట్రం, ధన్బాద్ లో గల బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ ప్రధాన కార్యాలయము కమిషనర్ కు లేఖ . డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్సి) ప్రచారం 4.0 నవంబర్, 2025 లో భారతదేశం అంతటా 2000 నగరాలు పట్టణాల్లో జరుగునున్నదని , ఈ సౌకర్యాలను పెన్షనర్లు పొందడానికి బొగ్గు గనుల పెన్షనర్లు పాల్గొనే విషయంపై ఆయన లేఖ రాశారు. సంబంధిత ప్రాంతీయ కార్యాలయ అధికారి పరిధి గోదావరిఖని అన్ని ప్రాంతాల్లో సింగరేణి మాజీ విశ్రాంత కార్మిక పెన్షనర్లు ఈ ప్రచార సమయంలో సౌకర్యాలను పొందేందుకు వీలు కల్పిస్తున్నాము. గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కార్యాలయంలో నవంబర్, 2025 నెలలో ఎవరైతే పదవి విరమణ చేసి పెన్షన్ ప్రతి నెల తీసు కుంటున్నారో అలాంటి వారి సౌలభ్యం కోసం ఈ కార్యాలయం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచారాన్ని 4.0 గ నిర్వహిస్తున్నాము .ఈ ప్రచారం కోసం శిబిరాల, వేదిక, ఇతర వివరాల షెడ్యూల్ ప్రకారం 2025, నవంబర్ నెల లో ని 3 , 4 తేదీల్లో రామగుండం -1 ఏరియాలో. అ 6, 7 తేదీల్లో రామగుండం ఏరియా-హెచ్. 10,11 తేదీల్లో రామగుండం -3 అండ్ ఎన్ ఈడిపిసి, హైదరాబాదులో. 12,13 తేదీల్లో శ్రీరాంపూర్ ఏరియా, 17,18 తేదీల్లో మందమర్రి ఏరియా, 24,25 తేదీల్లో బెల్లంపల్లి ఏరియా -కంగోలేటి లో. భూపాలపల్లి ఏరియాలో 19,20 తేదీల్లో. 26 న కార్యాలయానికి దాదాపుగా దగ్గరే ఉండే ఏరియాలైనా ఈశ్వర కృప వృద్ధాశ్రమం, వీర్లపల్లి, రామగుండం ఏరియా ఒకటి లో ఏర్పాటు. గోదావరిఖని సీఎం పిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నవంబర్ 3 నుంచి 28 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. కావున గోదావరిఖని సీఎంపిఎఫ్ ఆఫీస్ ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని విశ్రాంత మాజీ కార్మికులైన పెన్షనర్లు తాము ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతినెలా వారికి పెన్షన్ సక్రమంగా వచ్చేలా చూసుకోవాలని కమిషనర్ హరి పచౌరీ సూచించారు. ఈ స్పెషల్ ప్రోగ్రాం కు హాజరు అయ్యే పెన్షన్ దారులు తమ వెంట డిజిటల్ జీవన్ ప్రమాణ పత్రాన్ని సమర్పించాలని, పెన్షనర్లు ఆధార్ లింక్ మొబైల్ నంబర్ ను సమర్పించడానికి తమ వెంట పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను, అదేవిధంగా ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ లను కూడా తమ వెంట తీసుకొని రావాలని ఆయన కోరారు.

## అవకాశాన్ని సద్వినియోగించుకోవాలి

**ఎమ్మార్వో తోట రవీందర్**

**మంగపేట అక్టోబర్ 21(జనంసాక్షి) :** గిరిజనులకు సంబంధించిన పోడు పట్టా( ఆర్ఓఎఫ్ఆర్) గిరిజన రైతులు మరణించినట్లయితే అట్టి భూ హక్కును వారి వారసత్వం పట్టా పొందే వీలును సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమికి సంబంధించిన ధ్రువపత్రాలైన మరణించిన గిరిజన రైతు యొక్క మరణ ధ్రువీకరణ పత్రం, ఆర్ఓఎఫ్ఆర్ పాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ఆధార్ పత్రాలు, బ్యాంకు పాస్ బుక్ లను స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని వారు తెలిపారు.

## పాఠ్యపుస్తకాల పంపిణీ



**వాజేడు, అక్టోబర్ 21 ( జనం సాక్షి):** మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ప్రభుత్వం అందించే ఉచిత పార్ట్ 2 పాఠ్యపుస్తకాలను ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు పంపిణి చేయడం జరిగింది.అలాగే వాలంటీర్లకు సంబంధించిన మార్గదర్శిని మరియు బ్రౌజర్స్, అక్షర వికాసం పుస్తకాలను పంపిణీ చేయడం జరిగినది.